## కనిగిరి తాలూకా చిత్ర రహస్యములు

(నిర్మొగమాటి)

శ్రీ కేజరు కేశవరాజు శివరామయ్యగారు చని పోయిన తరువాత పూర్వకోపిడి పద్ధతులు తిరిగి ప్రారంభమైనవటనే పామూరు యెస్టేటులో పాపం. జమీన్దారుగారు వీటిని ఆదిలోనే అంత మొందించిన ఉభయులకు లాభముగా యుంటుందంటూరు వందగ లిమ్మోలేని పేద రైతులు.

* * *

శ్రీ రెడ్డిగారి పర్యటనము (పొదలు మొంగలి చర్ల వగైరా ప్రదేశములు) ముందురాబోవు ఎన్నికల ఎత్తేననియు, మొంగలిచర్ల పదవి శేషయ్యగారు వారివెంబడి తిరుగుచూ తన పాకాలమీదుగా మాలకొండకు రోడ్డువేయుట ప్రజలకు సౌకర్యమని యిచ్చిన సలహా స్వలాభ కారణమే తప్ప వేరేమి కాదనియు గ్రహించారే యీ ప్రాంతములవారు కూడా.

* * *

జమీన్ రైతు సంఘముల యేర్పాటు చేయవలెనని ప్రజలకు సౌకర్యముకేయు పాటుపడవలెనని ఇచ్చట ఓట్లుదుహిను తెలిసిన జస్టీసు ప్రియులు కొందరు ఆందోళనచేయ యత్నించుచున్నారే, ఇది అందుకా లేక ముందుకా?

* * *

పెదపవని యెస్టేటు ఇజారా గ్రామాదుల వారికిని (వెంకటగిరివి రెండి) రెవిన్యూ ఇన్స్పెక్టరు వారికిన్ని శిస్తుల విషయమున తగాదా యేర్పడి దివాంజిగారి నోటీసుకుపోయి ఫలితము చాల తీవ్ర రూపము దాల్చినదటనే పాపం ముందు ఇన్స్పెక్టరు వారేట్లుందురో.

* * *

గుంటుపల్లె, అయ్యవారికోట, లక్ష్మక్కపల్లె, బోడవాడ వగైరా గ్రామాదులవారు పంచాయితీలు స్థాపించ మవిప్లాయు చున్నారటనే. యీలాంటి అవసరాలను లెక్కచెయ్యకూడదా ప్రజా ప్రతినిధులైన మాలకొండారెడ్డి, శంకరయ్యగార్లు ఎప్పుడూ స్వలాభాలనిమిత్తమే పాటుపడకపాలే.

## క్రిమినలు లా అమెండు మెంటుబిల్లు

అసమ్మతి తెలుపుటకు పత్రికలు ప్రకటింపకపోవుట.

క్రిమినలు లా అమెండుమెంటు బిల్లు అసెంబ్లీలో తిరస్కరింప బడినప్పటికి రాజప్రతినిధి తనకుగల సర్టిఫికేటు అధికారము నుపయోగించి దాని నమలులోపెట్టెను. ఇందులకు అసమ్మతిని తెలుపుటకు సెప్టంబరు 27 తేది దేశమునం దేపత్రికను ప్రకటింపగూడదని భారత పత్రికాధిపతుల సంఘమువారు తీర్మానించిరి. దానిననుసరించి లాహోరులో 27 తేది భారతీయులకు సంబంధించిన యే పత్రికయును వెలువడలేదు. మహారాష్ట్రీయ పత్రికల ధరావతును దొరతనమువారు వాపసు రచుకొనుటచే అసమ్మతిని తెలుపుటకు మహారాష్ట్రీయ పత్రికలుగూడ వెలువడలేదు. కలకత్తా యందుకూడ భారతీయులకు సంబంధించిన యేపత్రికయు వెలువడలేదు. అహమదాబాదు, పూనాయందును గూడ వెలువడలేదు. మద్రాసు యందుగూడ 27 తేది వెలువడలేదు.

## మాతృస్మృతి.

(షేక్. దావూద్ సాహెబుగారు.)

౧

ఎటనంగంటివో మాతృదేవత కృపాహేమంతచే తస్క! సం
కట కాలంబున నిన్నుబ్రోతునను కాంక్షల్ మేజగుర్వంగ నిం
తటి మత్కాలము రాకమున్న భగవత్సాన్నిధ్యముం జేరి తం
తట దుఃఖాంబులు రాల్చు సంపద యెగాదా! నీకు నా సత్కృతుల్.

౨

అమ్మా! పిన్నతనాన నీ విడిన బాయం గల్గు ధీశక్తి, ని
త్యమ్మున్ జ్ఞప్తికి వచ్చుచున్నది, కవిత్వప్రాప్తిం గల్గించి దే
హమ్మున్ బుల్కలపాలుజేసి ప్రబలవ్యామోహముంగూర్చ నై
న్యమ్మున్ బొందెద చంతరంగమున త్వన్నామస్మృతి న్నిత్యమున్.

౩

ఎవ రీదాస్యజగాన నన్నుగని ప్రత్యేకించి ప్రేమించి తా
మవలోకించిన నంతమాత్రమున "నాన్నా"! రమ్మటంచాడు, బాం
ధవ ముఖ్యుల్గలరమ్మ! నీ స్మగణ మిథ్యారూపసందర్శనం
పువి శేవ మెమ్మికదే గదా హృది సతమ్ము న్వెల్గి యోదార్చుటల్.

౪

ఆకాలంబె లభింపగల్గు నెడ నాయానందమెట్లున్నో, కా
నీ! కన్పింపవు మర్త్యలోకమున నీ నిర్నిద్ర తేజంబుతో
నాకళ్యాణము గోరుదేవుని మహానందాన బ్రార్థింతు, దే
వా! కన్గో నెలవిమ్ము నాజనని రూపంబెప్డు స్వప్నాలలో.

౫

"కినుక యొకింతగల్గు మదికిన్ముదముల్ దనరారు కార్యవ
ర్తనములు మానియున్నపుడు" దండనసేసెనుకాని భావపే
టిని దభుకొత్తు పేర్మినిగడింది యొనర్చితె! ఎన్నడేని, బు
వ్వను ప్రియమార నాకిడి లవమ్మును నిద్దురబుచ్చుకున్నచో!

౬

గ్రాసముచింత నాకెపుడుగాని లభించునె నీవుగల్గ, వి
ద్యాసుమకాంక్ష భృంగ మటుతారెకు నన్నెవరేమియన్న బె
ట్రోసముతోడ నిల్చిలుచు రోదనయుక్తగళంబువించు, మా
తా! సుతురక్ష సేయుదుగదా, హృదయమ్మునదాచి నిత్యమున్


౭

కలరేగాని సహోదరుల్ సఖులు నాకష్టాల బోకార్చి స
ల్లలిత ప్రస్తుతమందహాసరుచి జిల్కంజాతురే కల్లగా
దె! లతల్ కాయలభారమూనుటగు పందిళ్లెన్న దేనొ, ని
స్తులకారుణ్య విహారిణీ! జనని! చేతోవీథి బ్రార్థించెదన్.

౮

శతమేకాదు సహస్రవర్షములె, లేశంబౌను దైవాజ్ఞ, స్వ
ర్గతవౌనీవు మదీయశీర్షమున యోగ్యంబైన త్వత్పాద రే
ణుతతిన్ దీవనలిచ్చి చిమ్ముమిటు మాన్యుండన్న నామంబు స
ద్గతికై కూర్చి జగంబువీడెదను నిన్దర్శించు కాంక్షాస్మృతిన్.


### రతిమాత్రలు



శ్రీ పురుషులకు ఆనందములో తనివితీర్చుటకివియే?

ఇందు రస విషాదులు చేర్చక కస్తూరి, బంగారు, హిమాలయపర్వతి వనమూలికలితోగొప్ప యోగీశ్వరులవద్ద గ్రహించి మునలితనము లోకములో లేకుండ జేయుటకు వీర్యపటుత్వము లేనివారికి లేపశక్తి కలిగించుటకు సంతానప్రాప్తి లేని స్త్రీలకు పుత్రభిక్షపెట్టుటకు ప్రయత్నించి ఈమహారోగరాజము వెల్లడిచేయుట కవకాశము కలిగించిరివి. సందేహించక వాడితీరుడు, లేదా విచారించిన లాభమున్నదా? గుణములేనిచో డబ్బు వాపసు చేతుము. అరగంటలో వీర్యమును రాయివలెజేసి రమించుటకు ఉల్లాసము కలుగజేయుటలో గర్వనకైపనికిరావు. చూచెదకేల శాస్త్రవ్రాయుము.

60 మాత్రలు 5-0-0

శాంపిల్కు 30 మాత్రలు రు. 3-0-0

డాక్టరు

ఎ. సాంబమూర్తి.

చికాకోలం.

### పండ్లు కట్టబడును

డాక్టర్

యం. కె. కోరాగారి

దంత చికిత్సాలయము,

ట్రంకు రోడ్డు, నెల్లూరు.



ఆహారమును బాగుగా నములుడు! జీర్ణశక్తి పెంపొందించుకొనుడు! ఆరోగ్యమును పొందుడు! చెడిన, పూడిన దంతములను పూర్తిగాగాని విడి విడిగా ఒక్కొక్కటిగాగాని కట్టించుకొని, సౌందర్యమును పొందుడు. యువకులుగుండు!

సౌందర్యమే సౌఖ్యము.

దంతముల సెట్టు గ్యారంటీ ఉపయోగము

దంతములకు, చిగుళ్లకు సంబంధించిన అన్ని వ్యాధులలో మాసలహానైకొని చికిత్సపొందుము చార్జీలు సులభము. అందరకు అందుబాటుగా నుండును.

### చలిసంహారిణి

చలులు, కీళ్లనొప్పులు, గనేరియా భగరంధ్రములు (బాటీలు,) సుఖవ్యాధులు తప్పక గుణమిచ్చును. ఇంజక్షన్ అనవసరము.

40 రోజుల మందు రు 5—0—0

20 రోజుల మందు రు 3—0—0

టి. వేణుగోపాలయ్య,

నెల్లూరు ఏజెంటు:—

టి. నారాయణరావు,

ట్రంకురోడ్డు నెల్లూరు.

### ఇంద్రియసంజీవినీవటి

స్త్రీవాంఛ లేనివారికి, యౌవనముపోయిన వారికి, శుక్లనష్టము మొదలగు వ్యాధులచే వీర్యము పల్చనైనవారికి, స్త్రీల, కుసుమవ్యాధులకు వర ప్రసాదము వంటిది. పథ్యములేదు అద్భుతమైన గుణమునిచ్చును.

50 మాత్రల సీసా 1 కి రు 1—8—0.

### గ్రహణిమాత్రలు

రక్త, జిగట, అతిసార, కాల గ్రహణి కలరా మొదలగు సమస్త విరేచనములకు అమోఘముగా పనిచేయును. ఒక మాత్రతో గుణము కనుపించును.

25 మాత్రల సీసా 1 కి రు 0—6—0.

క్యేటలాగు ఉచితము—ఏజెంట్లు కావలెను.

నల్లి వెంకటరెడ్డి,

ఇంద్రియ సంజీవి డిపో, యేలేటిపాడు,

పెనుగొండపోస్టు, పశ్చిమ గోదావరిజిల్లా.

### విచిత్రతర జ్యోతిషము.

జాతకములున్నా—లేకున్నా—"ప్రశ్న" వలన ప్రశ్నకైన పేర వ్రాయుడు. 3 ప్రశ్నలకు ప్రశ్న ఫలితాలు రు. 1. సంఫలము రు. 1, జీవితచరిత్ర రు. 3, శ్రీ పుడా అప్పలాచార్యులు.

## కాకినాడ కుట్రకేసు

"కుట్రనేరము ఋజువు కాలేదని"
హైకోర్టువారితీర్పు.

7 గురు ముద్దయిలు విడుదలచేయబడుట

కాకర్ల కామేశ్వరరావు, మరియు నెనమండుగురు ముద్దయిలపై దౌర్జన్యపద్ధతులవలంబించి ప్రభుత్వముపై తిరుగుబాటుచేయుటకు కుట్రపన్నిరనియు, కాకినాడ పోలీసుడిప్యూటి సూపరింటెండెంటు ఖా. బ ముస్తఫాలీఖాన్ గారిని మరికొందరు ప్రభుత్వోద్యోగులను హత్యచేయునుద్దేశముతో బాంబులు మొదలైన ఆయుధములను చేయ ప్రయత్నించిరనెడి నేరములపై ఇండియన్ పీనల్‌కోడు 120 (బి) శెక్షను క్రింద తూర్పుగోదావరి సెషన్సుజడ్జిగారు తొమ్మండుగురు ముద్దయిలపైనను 3 సం॥ లు మొదలు 14 లు సంవత్సరములవరకు వేర్వేరు శిక్షలను విధించియుండిరి

కాకరాల కామేశ్వరరావు, చిలకమర్రి నరసింహాచారిగార్లకు ప్రాణాపాయకరమగు ఆయుధముల మందును కలిగియున్నందులకు, లేక తయారు చేసినందుకు, ఆయుధమందు సామగ్రిచట్టము 6వ శెక్షనుక్రింద చెరి 7 సం॥ లు శిక్షవిధించిరి.

8-వ ముద్దయి భయంకరాచారిగారికి వేర్వేరు చార్జీలక్రింద మొత్తము 14సం॥ ద్వీపాంతరవాస శిక్ష విధింపబడెను.

ముద్దయిలందరును హైకోర్టుకు అపీలుచేసిరి. ఆగస్టు 6 వ తేదినుండి న్యాయమూర్తులు విచారణను ప్రారంభించిరి. సెప్టంబరు 26 తేది తీర్పుచెప్పుచు 1 వ ముద్దయి, 8 వ ముద్దయిని తప్ప తక్కిన ఏడుగురు ముద్దయిలను నిర్దోషులనుగా నిర్ణయించి వదలిరి—మొదటి ముద్దయి కాకర్ల కామేశ్వరరావుపై విధింపబడిన శిక్షను 7 సం॥ లనుండి 4 సం॥ లకును 8వ ముద్దాయి భయంకరాచారిగారిపై 14 సం॥ల ద్వీపాంతరమునుండి 7 సం॥ల కును తగ్గించిరి.

విడుదలచేయబడినవారు-1. చిలకమర్రి నరసింహాచారి. 2. అప్పనబోయిన సుందరం, 3. చల్లా అప్పారావు 4. వడ్లమాని శ్రీరామమూర్తి, 5. చిలకమర్రి సత్యనారాయణాచారి, 6. నండూరి నరసింహాచారి,7.ఓరుగంటి రామచంద్రయ్య.

తీర్పు.

న్యా॥ మాధవన్ నాయర్ గారు 120 పుటల తీర్పులో సాక్ష్యమును విపులముగా చర్చించిరి. మొత్తము సాక్ష్యమును బట్టి చూచినతొమ్మండుగురు ముద్దయిలపైనను కుట్రనేరము ఋజువగుటలేదనిరి. 8 వ ముద్దయి భయంకరాచారి మరియొక రిద్దరు ముద్దయిలతో కలసి, ఆయుధములను ప్రోగుచేసిరనియు, బందిపోటులను సలుప నుద్దేశించిరనియు, బాంబులను తయారు జేసిరనియు, డిప్యూటి పోలీసు సూపరిండెంటు మొదలైనవారిని చంపనాలోచించిరనియు మాత్రమే కొంతవరకు ప్రాసిక్యూషన్ సాక్ష్యమువలన ఋజువగుచున్నదనిరి.

"ఎక్సుప్లోసివు సబ్ స్టెన్సెసుచట్టము" క్రింద 9 వ ముద్దయి శ్రీ. సి. నరసింహాచారిపైనను, "ఇండియన్ ఆరమ్సు చట్టము" క్రింద ఏ. సుందరంపైనను మోపబడిన నేరములు ఋజువుకాలేదనిరి.

"ఎక్సుప్లోసివు సబ్‌స్టెన్సెస్ చట్టము" క్రింద భయంకరాచారి, కాకర్ల కామేశ్వరరావుగార్లపై మోపిన నేరములు ఋజువగుచున్నవనియు, కాని వారుభయులపైనను విధింసబడిన, 14 సం॥ లు 7 సం॥ ల శిక్షలు మాత్రము వారొనర్చిన దోషముకంటె చాల అధికముగా నున్నవనియు అందుచే భయంకరాచారిగారి శిక్షను 7 సం॥ లకును, కామేశ్వరరావుగారి శిక్షను 4 సం॥ లకును తగ్గించితిమనిరి. ప్రాసిక్యూషన్ వారు కుట్ర నేరమునుగూర్చియే తమ సాక్ష్యమునంతను సేకరించి, దానిపై ప్రధానముగా నాధారపడిరనియు కాని కుట్ర అభియోగము ఋజువులేనందున అసాక్ష్య మెక్కుడు ప్రయోజనకారి కాజాలక పోయెననియు, ఈసాక్ష్యమువలన కేసు స్వభావమును బట్టి సెషన్సుజడ్జిగారొసంగిన శిక్షలు అత్యంత కఠినముగా నున్నవనిరి.

న్యా॥ బరన్ గారు న్యా॥ మాధవన్ నాయిరు గారి నిర్ణయములతో నేకీభవించుటనే ప్రత్యేకముగా తమ తీర్పు చెప్పిరి. ఈ కేసులోని ముద్దయిలపై ఐ. పి. సి 121 ఏ. శక్షనుక్రింద నేరారోపణ కావింపబడలేదనియు, ఆశెక్షను క్రింద ప్రాసిక్యూటు చేయుటకు ప్రభుత్వమువారియొక్క అనుమతిని బొందియుండలేదనియు, ప్రభుత్వమును తొలగించుటకుగాను ముద్దయిలు కుట్రబన్నిరనెడి నేరము క్రిందవారిని ప్రాసిక్యూటు చేయవలెనను యుద్దేశము ఆదినుండియు లేనేలేదని శ్రీ యతిరాజ్ గారు వాదించిరనియు, ‹‹ అట్టిచో, రహస్య విప్లవ సంఘము ” అనునేరము అభియోగములలో చేర్పబడి యుండరాదనియు, ఇందువలన విస్తారముగ సాక్ష్యమే కేసులో ప్రవేశపెట్ట బడెనేకాని ప్రస్తుత మీ కేసునకు మాత్రమిది సంబంధించినది కాదనిరి. ఈ విషయములో ఉద్దేశమునుబట్టి నిర్ణయింపరాదనిరి. మిగుల సదుద్దేశములను కొనువాని ప్రేరేపణచేత ఘోరమైన నేరములు కావింపబడుట కద్దనిరి. కేసు మొత్తమంతటిని అవలోకించిన ‹‹ విప్లవ సంఘము ” ఏర్పడెనని ఎంతమాత్రమును రుజువు కాలేదనిరి. 8-వ ముద్దయి (భయంకరాచారి) అట్టి విప్లవసంఘ నిర్మాణోద్దేశములను నిండుగా కలిగియుండనేగాని, అవి పగటిస్వప్నములుగా అంతరించెనేగాని, కార్యరూపమును దాల్చలేదనిరి.

కుట్రనేరము రుజువుచేయబడలేదనియు, ఇందునుగూర్చి తమ సోదర న్యాయమూర్తి చెప్పిన విషయముతో తామేకీభవించుచున్నామనియు పల్కిరి. ప్రాసిక్యూషన్ వారు ఆరోపించిన 4 నేరములను తల పెట్టినటులు బుక్క 8-వ ముద్దాయినిగూర్చి మాత్రమే చెప్పవచ్చును. ఇందలి సాక్ష్యమునుబట్టి ప్రాసిక్యూషన్ సాక్షులందరు యథార్థమునే పల్కిరనియు, దాఖలు చేసిన పత్రములన్నియు నిక్కములేయనియు ఒకవేళ నమ్మినప్పటికిన్ని, తక్కిన ఎనమండుగురు ముద్దాయిలును 8-వ ముద్దయికి ఈ నేరములను కావించుటలో బాసటయైరని చెప్పసాధ్యముకాదనిరి. 8 వ ముద్దాయి తనయుద్దేశములను ఇతరులకు వెల్లడిచేయలేదనియే సాక్ష్యమువలన తేలుచున్నదనిరి. శిక్షల విషయములో న్యా॥ మాధవన్ నాయిరుగారి అభిప్రాయముతో నేకీభవించి, 1, 8 ముద్దయిలు తప్ప తక్కినవారు నిర్దోషులనిరి.

1-వ 8 వ, ముద్దయిలు కాకర్ల కామేశ్వరరావు, భయంకరాచారి గారలకు (బి) తరగతి యొసంగబడెను.


ఉచిత చికిత్స
స్త్రీవ్యాధులకు—గనేరియాకు

స్త్రీ వ్యాధులు, సుఖవ్యాధులు, వానివలనగలిగిన కీళ్ళనొప్పులు గండమాలాదులకుపదిసంవత్సరములకు అనుభవముపై చికిత్స వ్యాధి ఎంత తీవ్రముగనున్ననుసరే.
పంతంగి సుబ్రహ్మణ్యశర్మ,
ఆత్తితోట నెల్లూరు.

స్టౌ బీడి



ఒకసారి పీల్చి పొగాకుయందలి సువాసన గమనింపుడు.

"ప్రకటన"
నెల్లూరు పర్మనెంటు ఫండు (లిమిటెడ్) నెల్లూరు

ఒక సంవత్సర పరిమితిగల ఫిక్సెడు డిపాజిట్లు ఫండు చందాదారుల వద్దనుంచి సం 1 కి రు. 100 1 కి రు. 3—8—0 లు వడ్డీవంతున డిపాజిట్లు తీసుకొనబడును.
బి. ఆదిశేషయ్య,
కార్యదర్శి.

నకలు మందులను చూచి మోసపోకుడు.
40 సం॥లుగా ప్రఖ్యాతి జెందినది. కేవలము బాధసాధని.

అమృతాంజనము




అన్ని నొప్పులకు దివ్యామృతము.

తలనొప్పుల నూన్పును, వాయుపోటులను బాపును పార్శ్వపు నొప్పుల బారదోలును, పొట్టిపోగొట్టును, బెణుకుల ఛేదించును, వాపుల రూపుమాపును. దగ్గును తగ్గించును, దురదను తొలగించును.

అమృతాంజనము డిపో,
మద్రాసు, బొంబాయి, కలకత్తా.

## నెల్లూరుజిల్లా కాంగ్రెస్ సంఘసభలు

గతనెల తే 28-29 దులందు జిల్లా కాంగ్రెస్ సంఘాధ్యక్షులగు శ్రీయుత వెన్నెలకంటి రాఘవయ్యగారి యాజమాన్యమున జిల్లా కార్యనిర్వాహక సభయున్నూ, జిల్లా సంఘ సామాన్య సభయున్నూ, జరిగి క్రింది తీర్మానములు గావించబడెను.

### తీర్మానములు

జిల్లాకాంగ్రెస్ సంఘమునకు, ఈజిల్లాయందలి గల రైతుసంఘముల విషయమై కల్లూరు గారు వ్రాసినట్టి ఉత్తరముల విషయమై కరాచీ కాంగ్రెస్ మహాసభలో తీర్మానింపబడిన 19,20,21 క్లాజుల ననుసరించి యీజిల్లా కాంగ్రెస్ సంఘపు కార్యాలను తెలుపగల అధ్యక్షులు వ్రాసినవిషయము పంపించవలసినదిగానున్నూ, మిగత భూస్తితివరములు తెలియగలందులకుగా, నెల్లూరుజిల్లా రైతు సంఘముయొక్కయు, జమీందారీ రైతు సంఘముయొక్కయు, అధ్యక్ష, కార్యదర్శులకు వ్రాయించి కనుగొనవలసినదిగా తీర్మానించడమైనది.

(2) క్రిమినల్ లా అమెండుమెంటు బిల్లు రెండుసార్లు అసెంబ్లీ సభ్యులచేత త్రోసివేయబడినను, ప్రజాభిప్రాయమును నిర్లక్ష్యముచేయుచూ, వైస్రాయిగారు సర్టిఫై చేసినందుకు నిరసించుచూ ఈబిల్లును తిరస్కరించినందులకు సహాయబడిన అసెంబ్లీ సభ్యులను, ఈసభవారు అభినందించడమైనది.

(3) జిల్లాకాంగ్రెస్ చరిత్రను వ్రాయువిషయమై నిర్ణయించియుండు నగర్ కమిటీవారు అక్టోబరు నెలాఖరులోగానే చరిత్రను తయారుచేయించి జిల్లా సంఘమునకు పంపించవలసినదిగా తీర్మానించడమైనది.

(4) (అ) ఈసంవత్సరం డిసంబరు మాసమందు జిల్లా రాజకీయ మహాసభను జరుపవలసినదిగా తీర్మానించుచూ ఆసభకు అధ్యక్షత వహించుటకు, ఈక్రింది నాయకులను కోరవలసినదిగా తీర్మానించడమైనది.

(1) భూలాభాయి దేశాయి (2) అసఫ్అలీ (3) డాక్టరు పట్టాభిసీతారామయ్య (4) సి. ఆర్. రెడ్డిగార్లు.

(ఆ) ఆహ్వానసంఘమును ఎర్పాటు చేయుటకుగాను ఈ దిగువవారిని ఒక ఉపసంఘముగా ఎన్నుకోవడమైనది.

(1) వెన్నెలకంటి రాఘవయ్య (అధ్యక్షులు) (2) గండవరపు హనుమారెడ్డి (కార్యదర్శి) (3) బెజవాడ గోపాలరెడ్డి (4) బొమ్మారెడ్డి శేషురెడ్డి (5) కటికినేని కళ్యాణరావుగార్లు (సభ్యులు)

(5) ఆహ్వాన సంఘసభ్యులు రు 1-0-0 చెల్లించవలసియుండా నిర్ణయించడమైనది. ప్రతినిధి రుసుము రు 0-8-0 యున్నూ ప్రేక్షకులకు 0-2-0 లకు తక్కువకాకుండా నిర్ణయించడమైనది.

(6) భూ డి ప త్తి కూలీలసమ్మె సందర్భమున, రాజీపడినందులకు రైతులను, కూలీలను యీసభవారు అభినందించుచున్నారు.

(6) యీజిల్లాయందలి గాంధి ఇర్విన్ ప్యాక్టు ననుసరించి ఉప్పు తీయుహక్కును నిరోధించినట్లుగా సర్కారువారు చేసిన ప్రకటనను గురించి యిందువిషయమై వివరములు కనుగొనుటకుగా జిల్లా సంఘాధ్యక్షులకు అధికార మియ్యడమైనది.

(7) తే 1-7-35 ది నుండి యింతవరకు జిల్లా కార్యనిర్వాహక సంఘమువారు రైతులు, కూలీలు విషయమై చేసినట్టి కార్యనివేదికను అంగీకరించడమైనది.

### జమీన్ రైతులు

తే 15-7-35 ది గల జిల్లావర్కింగ్ కమిటీవారి నెం 6వ తీర్మానము ననుసరించి జమీన్ రైతులయొక్క కనీసపు హక్కుల విషయమై తే 8-10-35 ది లోపుగా ఉపసంఘ నివేదికలను పంపించవలసినట్లుగా కోరడమైనది.

గండవరపు హనుమారెడ్డి.
ప్రధాన కార్యదర్శి,

## ఇటలీ - అబిసీనియా తగాదా.

(1వ పేజీ తరువాయి.)

చికను తయారుచేయ వలయునని సమితి పుద్యోగులకు ఉత్తర్వొసంగబడెను. సమితి సిద్ధాంతములను బలపరచుచు అన్ని రాజ్యముల ప్రతినిధులు ప్రకటనలను గావించిరి. తన విదేశాంగ విధానమంతయు సమితికి అనుగుణ్యముగ విధముగ నిర్ణయింప సంకల్పించుచున్నట్లు బ్రిటను ప్రతినిధి తెల్పెను. ఇతర దేశ ప్రతినిధులుకూడ యిట్టి ప్రకటనలే గావించిరి.

### లాయిడు జార్జిగారు.

లాయిడు జార్జిగారు లండనులో శాంతి ప్రతిష్టాపన కార్యాలోచన సభయందు ఉపన్యసించుచు, ఇక నొకటి రెండు వారములలో యుద్ధారంభము కాక తప్పదని జోస్యముపల్కిరి. జాతి సమితి ప్రయోగింపదలచిన నిర్బంధములు యదార్థముగ ప్రయోగింపబడినను అందువలన నెట్టి లాభ ముండదని తెల్పిరి.

### సర్ స్టాఫర్డు క్రిప్సుగారు

సర్ స్టాఫర్డు క్రిప్సుగారు సోషలిష్టు లీగ్ యుద్ధనివారణ సభ యందుపన్యసించుచు నేటి అంతర్జాతీయ పరిస్థితులకును 1914 సంవత్సర పరిస్థితులకును సాదృశ్యము గలదని నుడివిరి. జాతి సమితిలో శేనిదేశములు ఏకమై, బలపడి, ఆర్థిక నిర్బంధముల పరుస్థమీద భయంకర ప్రపంచ మహాసంగ్రామ మొకటి తటస్థింప వచ్చునని.

ప్రపంచములోని కెల్ల బలిష్టములైన మూడు రాజ్యములు ఆయుధ సన్నాహముల నభివృద్ధి చేసి యింకను చేయుచున్నవి. పరరాజ్యముల నాక్రమింప జూచుచున్నవి. ఇటలీ ఎధియోపియా యందును, జర్మనీ ఎచట అవకాశము దొరికిన నచట, జపాను చీనాలో, తమతమ రాజ్యములను విస్తరింపజేయ గాచుకొనియున్నవి. ఇట్టి పరిస్థితులందు మన ప్రస్తుత కర్తవ్యములు రెండే యిపుడు కన్పించుచున్నవి. జపాను యొక్క ప్రవర్తించినటుల భూరకయుండి పరరాజ్యాక్రమణము నామోదించుట, లేదా, ఇటలీ విషయము మనము బెదరించులాగున ఆర్థికనిర్బంధము చేతనో బలప్రయోగముచేతనో అట్టి అన్యాక్రమణమును నిరోధించుట.

కాని ఒక్క ఇటలీ విషయమయిన ఆక్రమణమును నిరోధించుటవలన ఆర్థిక సంబంధమైన యుద్ధ బీజములు నిర్మూలము కావు. జర్మని యుద్ధారంభమై 21 సంవత్సరములు గడచినను పరకష్టములింకను క్లిష్టతరములగుచున్నవి. జర్మనీ యుద్ధ నైతికము మునుపటికన్న నుపద్రవకరముగ విజృంభించియున్నది. నిరంకుశాధికారియగు ముస్సోలినీ అబిసీనియాను కబలింప జేవియున్నాడు. 1914 సంవత్సర పరిస్థితులకును, నేటి పరిస్థితులకును బలమయిన సాదృశ్య మేర్పడుచున్నది అపుడు జరిగిన వాదోపవాదములే యిపుడు మరల నుపయోగింప బడుచున్నవి. ఆర్థిక నిర్బంధముల విమ్మట ఐరోపా మహాసంగ్రామముగూడ సంభవింపవచ్చును.

9—10—35 మొదలు



[illegible]

REX in a thrilling fight with a panther in "King of the Wild Horses"—A Columbia Picture
2 col. Scene cut or mat KWH-98

మరియు 5 గొప్ప కామిక్కులు చూపబడును.

థం ...లిం!! ఒకటే పర్యాయము!!

2000 అడవి గుర్రములు తెరమీద ఒకటేసారి కనుపడుట చూచువారి హృదయములు గగుర్పాటు పొందక మానవు.

భయంకరమగుపులులను, సింహములను, గుర్రములు సునాయాసముగా చంపును.

SON OF KONG 17-10-35.

Next Picture:- CITY LIGHTS, ROBINSON CRUSOE, B. E. BALINE.

9—10—35 Wednesday

THE
**New Talkie Picture Palace,**
NELLORE.
**(The Palace of Varieties.)**
Will exhibit
Best Columbia Picture

# King of Wild Horses

A Picture of Sacred Rites of American Indians.
With 5 best and Super Comics

Spectucular !! Thundering Thrills !!!

**Cast**

| | | |
|---|---|---|
| Rex, | The Hero ... ... ... | REX. |
| Lady, | The Heroine ... ... ... | LADY. |
| Marquis | The Villain ... ... ... | MARQUIS. |

6—30 గం॥ దినమునకు రెండాటలు 10
9-10-35 బుధవారం మొదల
4 రోజులు మాత్రమే!
ది న్యూటాకీ పిక్చర్ పాలస్ నెల్లూరు
(పాలస్ అఫ్ వెరయిటీస్)
కలంబియా ఫిలిం కంపెనివారిచే తయారుచేయబడిన

# అడవి గుర్రముల రాజు

ప్రదర్శింపబడును.

ఎ. టి. బాబురావు, మేనేజరు. యస్. అహమ్మద్ భాషా. ప్రొప్రైయిటరు.

Printer, Publisher. and Ed...r—N. Venkatrama Naidu - ZaminRyot Press, Gandhi Chowk, Nellore.